నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,2 అక్టోబర్ 2024


# కవితా విశ్లేషణ పోటీలలో బహుమతి సాధించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అభ్యుదయ రచయితల సంఘం కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కవితా పఠన, విశ్లేషణ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి బహుమతి సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. నిత్య సాహితీ సంచార యోధుడిగా పేరుపొందిన డాక్టర్ అద్దేపల్లి రామ్మోహన్రావు కవిత్వం నేటి తరానికి పరిచయం కావాలనే ఉద్దేశంతో కళాశాల విద్యార్థులకు డాక్టర్ అద్దేపల్లి రామ్మోహన్రావు గారి కవితా పఠన, విశ్లేషణ కార్యక్రమం అరసం ఆధ్వర్యంలో ఆదివారం ఎస్టియు భవన్లో జరిగింది. ఈ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థి డి ఎస్ శ్రీ భావన డాక్టర్ అద్దేపల్లి "మెరుపు పువ్వు" పుస్తకంలో 'నాకు జీవితం కవిత్వం వేరు వేరు కాదు' అనే కవిత పై విశ్లేషణ చేసి తృతీయ బహుమతి సాధించింది. ఆదివారం అరసం ఆధ్వర్యంలో జరిగిన సభలో అధ్యక్షులు పి. సుబ్బరాజు, కార్యదర్శి పి.పద్మజవాణి బహుమతులు అందించారు. వి శ్రీరామ్, బి అవినాష్ కవితా పఠన పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు భావన అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, సాహిత్యము సమాజ హితమని అన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జి మూర్తి, తెలుగు విభాగాధిపతి తేజేశ్వరరావు అభినందించారు.

# 'స్వఛత' కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

## – జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు మంగళవారం జరిగిన స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత శ్రమదానం ర్యాలీలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పాల్గొన్నారు. ముందుగాఐటీడీఏకార్యాలయం వద్ద చెత్తాచెదారాన్ని శ్రమదానంతో పరిశుభ్రం చేసి, అనంతరం ఐటీడీఏ కార్యాలయం నుండిఅంబేద్కర్ సెంటర్వరకురోడ్డుకుఇరువైపులాఉన్న చెత్తాచెదారాన్ని శ్రమదానం నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ సెంటర్లో వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో మానవహారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ కేవలంస్వాతంత్ర్యమే కాకుండా స్వచ్ఛమైన భారతదేశం అభివృద్ధిని ఆకాంక్షించారన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధించిన తర్వాత స్వచ్ఛభారత్ సాధించే లక్ష్యంతో కృషిచేస్తామని, నేను పరిశుభ్రంగా ఉండటంతోపాటు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయిస్తానని ప్రతి సంవత్సరం 100 గంటలుప్రతి వారానికి రెండు గంటలు శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అదేవిధంగా భారతదేశాన్ని శుభ్రపరచడంలో తనవంతు సమయం కేటాయిస్తానని అందరితో మానవహారంలో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ప్రతి శుక్రవారం ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు శ్రమదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా అందరు కలిసికట్టుగా ఈ కార్యక్రమానికి గ్రామానికి సంబంధించిన ప్రజలు ముందుకు రావాలని ఆయనఅన్నారు.వర్తకదుకాణాల దగ్గర ఎప్పటిక ప్పుడు చెత్తాచెదారం లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేయాలని ఆయన అన్నారు. కొబ్బరి బొండాలు అమ్మేవారుచెత్తలేకుండా ఒక సంచిలో వేయాలన్నారు. మన వీధిలో,మన గ్రామాలు, మన ప్రాంతాలు ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు అదేవిధంగా శ్రమదానం ద్వారా నిర్వహించు కోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం (శ్రమదానం) సెప్టెంబర్ 17వ తారీకు నుండి ఈనెల రెండవ తారీకు వరకుఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారికొండలరావు, ఐటీడీఏ ఏఓ డి.ఎన్.వి. రమణ, సర్పంచ్ యం.బొజ్జయ్య,డిఎల్డిఓ కోటేశ్వర రావు, డివిజనల్ పంచాయతీ అధికారి అబ్బులు, ఐఓపిఆర్ అండ్ ఆర్డి జాన్మిల్టన్,ఎంపీడీవో హరికృష్ణ,ఎస్ఓమార్తమ్మ,వివిధ కళాశాలల విద్యార్థులు, వివిధ పాఠశాలల విద్యార్థులు ,వివిధశాఖల అధికారులు, సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాడవాడల ఫించన్లు పంపిణీ

## – వాడపాలెంలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** మండల పరిధిలోని 17 గ్రామాల్లో వాడవాడల పింఛన్ల పంపిణీ కార్యక్రమం జాతర మహోత్సవంల జరిగింది మంగళవారం టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు సచివాలయ సిబ్బంది ఒకటవ తేదీ కావడంతో సెప్టెంబర్ నెల ఫించన్లు ఇంటింటికీ వెళ్లి పంపిణీచేశారు. అవ్వతాతలకు, వితంతువులకు, దివ్యాంగులకు అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు వితంతువులకు 4000 పింఛన్, దివ్యాంగులకు 6000 నుండి 15వేల రూపాయల వరకు ఇంటింటికి ఫించన్లు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. పింఛన్ దారులకు నేరుగా ఇంటి వద్ద పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంగళవారం వాడపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బండారు సత్యనందరావు సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులుతో కలసి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రం ఆత్రేయపురంలో మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, పేరవరంలోముళ్ళపూడి భాస్కరరావు, అంకంపాలెంలో కరుటూరి నరసింహారావు, లోల్ల గ్రామంలో సర్పంచ్ కాయల జగన్నాథం, మెర్లపాలెంలో సర్పంచ్ మెర్ల రాము, పలు గ్రామాల్లో ఆయా గ్రామాల టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలపరిధిలోని 17 గ్రామాల్లో 9729 మంది లబ్ధిదారులకు సుమారు 4కోట్ల రూపాయలు నగదునుఇంటింటికివెళ్లిఅందిస్తుండడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి ప్రదాత జిఎంసి బాలయోగి

## – ఘనంగా బాలయోగి 73వ జయంతి కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కోనసీమ అభివృద్ధి ప్రదాత స్వర్గీయ గంటి మోహనచంద్ర బాలయోగి అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు. మాజీ లోక్సభ స్పీకర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిఎంసి బాలయోగి 73వ జయంతి కాకినాడ సిటీ నియోజకవర్గం యానం రోడ్డు బాలయోగి సెంటర్ నందు బాల్యకు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ స్వర్గీయ జీఎంసీ బాలయోగి సామాన్య కుటుంబంలో జన్మించి తెలుగుదేశం పార్టీలో అంచులంచులుగా అనేక పదవులు అధిరోహించి పార్టీకి ఎనలేని గుర్తింపును తీసుకువచ్చారని, లోక్ సభ స్పీకర్గా బాలయోగి గారు తూర్పుగోదావరి జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకుతెచ్చి జిల్లా అభివృద్ధి ప్రదాతగా నేటికీ జిల్లా ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవరాజు, సీకోటి అప్పలకొండ, అంబటి చిన్న, గంటి సత్తిబాబు, గొరుసు దుర్గారావు, పసగడుగుల శేషగిరిరావు, బూడి ప్రకాష్, పిర్ల లక్ష్మీ ప్రసన్న, పలివెల లక్ష్మి, జాన్ వెస్లీ, తెప్పల రామలింగేశ్వరరావు, ఆయేషా, ఇమాం సాహెబ్, కస్మూర్, గుత్తుల రమణ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు అక్టోబర్ 02 ముగింపు నేపథ్యంలో మంగళవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జేసీ రాహుల్ మీనా.. క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అక్టోబర్ 02 బుధవారం చేపట్టాల్సి కార్యక్రమాలపై జేసీ.. ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సెప్టెంబర్ నెల 17 నుంచి నేటి వరకు స్వచ్ఛతా హీ సేవా కింద వివిధ అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, పరిశుభ్రత, వనమహోత్సవం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.

అక్టోబర్ 02 స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ దివాస్ కింద ఘనంగా వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ కళాశాల,పాఠశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పారిశుద్ధ్య కార్మికులకు సత్కార కార్యక్రమాలు చేపట్టాలని జేసీ రాహుల్ మీనా.. ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.

**కేంద్ర మంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాటు చేయాలి.. జేసీ రాహుల్ మీనా**

ఈ నెల 05న కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి బన్వారీలాల్ వర్మ (బీ.ఎల్.వర్మ) కాకినాడ జిల్లా ఒక రోజు పర్యటనకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లాలో గత ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన దివ్యాంగుల శిబిరాలలో కృత్రిమ పరికరాల అవసరం నిమిత్తం పేర్లు నమోదు చేసుకున్న దివ్యాంగులకు కేంద్ర మంత్రి బీఎల్.వర్మ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ రూరల్, కాకినాడ పట్టణ ప్రాంతాల్లో నిర్వహించే దివ్యాంగుల పరికరాల పంపిణీ కార్యక్రమంలో కేంద్రమంత్రి హాజరుకానున్నారని జేసీ తెలిపారు. మిగిలిన నియోజకవర్గాల దివ్యాంగులకు స్థానిక శాసనసభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర మంత్రి కాకినాడ జిల్లాలో పర్యటన నేపథ్యంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జేసీ రాహుల్ మీనా ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జేడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, జీజీహెచ్ ఆర్ఎంవో డా. అనిత, డిజాయిబుల్ వెల్ఫేర్ ఇన్చార్జి ఏడి పి.నారాయణ మూర్తి, జేడ్పీ డిప్యూటీ సీఈవో రామ్కుమార్, ట్రాన్స్పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ని నిషేధిద్దాం..
# పర్యావరణాన్ని కాపాడుకుందాం

## – నాగిరెడ్డి సతీష్రావు



**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** రామచంద్రపురం మండలం హసన్బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు సూచన మేరకు సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో పదిహేనవ రోజు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయం సిబ్బంది హసన్బాద గ్రామ సర్వేయర్ ప్రమోద్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులచే పబ్లిక్ ప్రదేశాల్లో డ్రైనేజీలను శుభ్రపరిచారు. అదేవిధంగా చెత్తను డ్రైనేజీలలో వేయరాదని ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని ఇంటింటికి తిరిగి సచివాలయం సిబ్బంది గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వార్డ్సభ్యులు, ప్రజాప్రతినిధులు,సచివాలయం, పంచాయితీ, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛభారత్ దివస్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరి భాగస్వామ్యంతో బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన కలలుగన్న పరిశుభ్రత, ఆరోగ్యం వెల్లివిరిసే భారతావని సాధనకు ప్రతి ఒక్కరూ కృత నిశ్చయం చేపట్టి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో చైతన్యంతో పాల్గొవాలని ఆయన కోరారు. బుధవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో పరిశుభ్రతా కార్యక్రమాలను చేపట్టాలని, అలాగే పరిశుభ్రత సాధనలో సేవలు అందించిన పారిశుద్య కార్మికులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలకు కృతజ్ఞతాపూర్వక సత్కారాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రతలో మెరుగైన ఫలితాలను సాధించిన పట్టన, పంచాయితీ వార్డులకు ర్యాంకింగ్ ఇచ్చి ఉత్తమ వార్డు ప్రజలకు అభినందనలు తెలియజేయాలన్నారు. ఆవాసాల వారీగా రానున్న ఏడాది కాలంలో మంచి పారిశుద్యం సాధనకు కార్యాచరణ ప్రణాళికలను, లక్ష్యాలను నిర్ధేశించుకోవాలని ఆయన కోరారు. ఈ లక్ష్యాలను ఆర్టిజీ, డ్రోన్ ద్వారా పర్యవేక్షించాలని, ప్రతి ఆవాసం చెత్తకుప్పలు లేని ఆవాసంగా తీర్చిదిద్దాలన్నారు. అన్ని పట్టనాలు, గ్రామాల్లో ఇంటింటి నుండి నూరు శాతం సెగ్రిగేట్ చేసిన వ్యర్థాల సేకరణ అమలులోకి తేవాలని ఆదేశించారు. వచ్చే మార్చి 31వ తేదీ నాటికి అన్ని సంపద కేంద్రలను వినియోగంలోకి తేవాలన్నారు. స్వచ్ఛ భారత్ ఆశయ సాధనలో కాకినాడ జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ రకాల సామాజిక పింఛన్లు ప్రభుత్వ సూచనలు మేరకు ప్రతీ నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. మారేడుమిల్లి గ్రామంలోని దొరవీధిలో ఈ నెలకు సంబంధించిన సామాజిక పింఛన్లు మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ నెలా అల్లూరి సీతారామరాజు జిల్లాలో సామాజిక పింఛన్లు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రభుత్వ సిబ్బందితో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో పింఛన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం గత నెల 22వ తేదిన మారేడుమిల్లి మండలంలో జలతరంగిణి పర్యాటక ప్రాంతంలో మెడికల్ విద్యార్థులు గల్లంతైన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పరిశీలించారు. ఈ పర్యాటక ప్రాంతంలో పూర్తిగా భద్రత వలయాలు ఏర్పాటు చేసిన తర్వాత పర్యాటకులను అనుమతించాలని అటవీశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర కిషోర్, వైస్ ఎంపీపీ యల్.రవికుమార్, మారేడుమిల్లి పంచాయతీ సర్పంచ్ కొండ జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆదిత్య' లో రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆద్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం






కాకినాడ, మేజర్ న్యూస్ : నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా స్థానిక సాంబమూర్తి నగర్లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి ఆద్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిభిరమును నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ బ్లడ్ గ్రూపులు మొత్తం 8 గ్రూపులు ఉంటాయని, ప్రతి ఒక్కరు వారి రక్త గ్రూపు తెలుసుకోవల్సిన అవసరం ఎంతైనా వుందని, మారుతున్న వాతావరణంలో వ్యాధులు బాగా అధికమవుతున్న కారణంగా రక్త గ్రహీతల సంఖ్య రోజురోజుకి అధికమవుతుందని, రక్తం తయారుచేయలేనిది కాబట్టి ప్రతి ఒక్కరు స్వచ్ఛంద రక్తదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థినీలు పాల్గొనడం చాలా ఆనందకరమైన విషయమని, ప్రస్తుత రోజుల్లో మగవారితో పోటీగా అన్ని రకాల సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని ఈ విషయం మరొకసారి ఋజువయ్యిందని ఆయన తెలియజేశారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ డా॥ పి.కామరాజు మాట్లాడుతూ రక్తదానంపై ప్రతీ విద్యార్థినీ అవగాహన కలిగి ఉండాలని, తను అవగాహన కలిగి ఉండడమే కాకుండా తమ ఇంటిలో వారికి, బంధువులకు, స్నేహితులకు అవగాహన కల్పించాలని తద్వారా రక్తదానం చేసేవారి సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుందని తెలియజేశారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ ఉదయభాను మాట్లాడుతూ సమాజంలో రక్తదానంపై అవగాహన కల్పించి ప్రజలలో భయాన్ని తొలగించాలని, అందరూ స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొని ఆపదలో ఉన్న వారికి అండగా ఉండాలని, కళాశాల విద్యార్థినులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది జన్మ దినోత్సవం మరియు వివాహదినోత్సవం వంటి సందర్భాలలో రక్తదానం వంటి కార్యక్రమాలు చేయటం అలవాటు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండాలని, ఆకస్మికంగా జరిగే ప్రమాదాలలో వ్యక్తులకు అవసరమయ్యే రక్త గ్రూపుల గూర్చి విద్యార్థులకు అవగాహన అవసరమని, ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో తోటివారికి సహాయం చేయాలనే సేవాదృక్పదం అలవడుతాయని తెలియజేశారు. కళాశాలలో జరిగిన బ్లడ్ క్యాంప్లో సుమారు 40 మంది విద్యార్థినులు మరియు అధ్యాపకులు పాల్గొని రక్తదానం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, రోటరీ బ్లడ్ బ్యాంక్ మెంబర్ వెంకన్న కళాశాల జాతీయ సేవా పథక కార్య నిర్వహణ అధికారాలు పి.సురేఖ, యమ్.శ్రీనివాస్, కె.నవ్య, ఫిజికల్ డైరెక్టర్ యన్. సత్యవతి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిరంతరం రక్తదాన శిభిరాలు - గోరంట్ల





**రాజమండ్రి,మేజర్న్యూస్ :** లయన్స్క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భముగా ప్రకాష్ నగర్లో నూతనం గా ప్రారంభించిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకులో 36మంది రక్తదానం చేసారు. రక్తదానం చేసినవారికి లయన్స్క్లబ్ రాజమహేంద్రవరం తరపున ప్రశంసాపత్రంతో బాటు జ్ఞాపికలను అందచేసారు. క్లబ్ అధ్యక్షులు మద్దుల వి.ఎస్. శ్రీరామ గుప్త అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా॥ గోరంట్ల రవిరామ కిరణ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో రక్తదాన ఆవశ్యకతను ప్రోత్సహిస్తూ చేయడం వలన, అనేక మంది ప్రాణాలు కాపాడే అవకాశం వస్తుందని అన్నారు. నిరంతరం రక్తదాన శిభిరాలు నిర్వహించడం ద్వారా సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు అన్నారు. పూర్వపు గవర్నర్ గ్రంథి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం అని, ఒకరు ఇచ్చిన బ్లడ్ నాలుగు ప్రాణాలు కాపాడుతుందని, లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం, ఇక ముందు కూడా ఎన్టీఆర్ ట్రస్ట్తో కలిసి నిరంతరం రక్తదానాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలలో పని చేస్తామని చెప్పారు. చివరగా క్లబ్ కార్యదర్శి వెన్నా కుమారస్వామి వందన సమర్పణ చేయగా, క్లబ్ అడ్మిన్ గ్రంథి వసంత కుమారి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ అడ్మిన్ తమ్మన వెంకట్, లయన్ మాధవ రావు, లయన్ బుచ్చిరాజు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం రాజమహేంద్రవరానికి చెందిన పెరిచర్ల సూర్యనారాయణరాజు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## రక్తదానం చేసిన మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా లయన్ జి.వి. రావు డిగ్రీ కాలేజీ విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసారు.వీరిని మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ రక్తదానం ఆపదలో ఉన్న వారికి సంజీవని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు తొగరు మూర్తి, మోడరన్ కాలేజీ ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ జి.మాణిక్యం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు ఐక్యంగా కదులుదాం

**- ఎమ్.ఎల్.ఎ.నానాజీ**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి పవిత్ర ప్రసాదం (లడ్డు) తయారీలో జరిగిన నెయ్యి అవతకవతలపై గత 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన దీక్షకు సంఘీభావంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ సతి సమేతంగా ఆయన స్వగ్రహం దగ్గర "ఓం నమో నారాయణాయ మంత్ర పఠనం" కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి వందలాది వేద పండితులు మరియు కలియుగ దైవం తిరుమల తిరుపతి దేవస్థాన వేద పండితులు ప్రత్యేకంగ పాల్గొని ఆశీర్వాదం చేసారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వేదపండితులందరికి పంతం నానాజీ సతి సమేతంగా ప్రత్యేకంగా సత్కరించారు.కాకినాడ నగరంలో మంగళవారం వేదగోషతో నానాజీ నివాసంతో పాటు ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. శ్రీబ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సనాతన ధర్మం గురించి శాసనసభ్యులు నానాజీ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అద్భుతమని కొనియాడారు.రాజకీయ నాయకుల అందరూ కలసి ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తే భారతీయ సనాతన ధర్మనికి ఉజ్వల భవిష్యత్తు వుంటున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సనాతన ధర్మపరిరక్షణకు ముందుకు రావడం సంఘంతరుపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు.వారి పార్టీకి చెందిన శాసన సభ్యులు నానాజీ కూడా సనాతన ధర్మరక్షణకు రాజకీయాలకు అతీతంగా అందరూ రావడం శుభపరిణామమని చెప్పారు.నిత్యమూ తాము భగవంతుణ్ణి ప్రార్ధించే అంశం యిదే అని డిసిఎమ్ పవన్ రూపంలో రావడం ప్రపంచవ్యాప్తంగా ఆలోచింప చేసేవిధంగా వుందన్నారు. అయితే కారణం పరిశీలిస్తే హిందువుగా ఆవేదన కల్గించిదన్నారు. ఆ భగవంతుడు డిసిఎమ్ పవన్ రూపంలో ఈ కలియుగంలో కల్కి పురుషుడు అవతరించాడా అని ఆయన ఆధ్వర్యంలో సనాతన ధర్మపరిరక్షణకు వచ్చారా అని అనిపిస్తోందని, ఇటువంటి వారికి ఆ దేవదేవుడు పరిపూర్ణమైన ఆయుఆరోగ్యాలు కలుగచేసి మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిచాలన్న అభిప్రాయాన్ని పసుమర్తి వ్యక్తంచేసారు.





సంఘంతరుపున పసుమర్తితో పాటు కార్యదర్శి ప్రొద్దుటూరు విశ్వనాధ శర్మ, కోశాధికారి కప్పగంతుల సాయిరామ్ శర్మ, గౌరవాధ్యక్షులు దివిలి శ్రీనివాసాచార్యులు, తనికెళ్ళ రాంబాబు, ఉపాధ్యక్షులు మర్ల జగన్నాధ శర్మ, చల్లా రామయ్య, పసుమర్తి రామకృష్ణ, కొంపెల్ల వెంకట సూర్యనారాయణ, యాతగిరి మధ్వేష్, డా.యాతగిరి పరశురామ్ లు నానాజీని ప్రత్యేకంగా ఆశ్వీదించారు. కార్యక్రమంలో సుమారు 350 మంది వేద మరాయు బ్రాహ్మణ, అర్చక ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ మరియు బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు, శ్రేణులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల,గ్రామ స్థాయి నాయకులు మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిటి రహదారిపై పడిన గండిని పూడ్చాలంటూ వినతి



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని వాతంగి ఓగిపాలెం గ్రామాల మధ్య బీటీ రహదారి పై పడిన గండిని తక్షణం పూడ్చాలని,ఆ ప్రాంతంలో కలవర్టు నిర్మించాలని లోదొడ్డి సర్పంచ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అధికారులను కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ రహదారికి పెద్దపెద్ద గండ్లు పడ్డాయని, ఈ రహదారి మీదుగా వందలాది మంది నిత్యం రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో గండ్లు పడడం వలన రాకపోకలు అంతరాయం కలుగుతుందని, అత్యవసర పరిస్థితుల్లో గిరిజనుల ఇబ్బందులు పడుతున్న తరుణంలో తక్షణం అధికారులు స్పందించి కలవర్టు పనులునిర్మించేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ మేరకు మంగళవారం లోతా రామారావు స్థానిక గిరిజన సంక్షేమ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రాజవొమ్మంగి విద్యార్థి ఎంపిక



**రాజవమ్మంగి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రాజవొమ్మంగి విద్యార్థి ఎంపిక అయినట్లు ఎంఈఓ సత్యనారాయణ దొర తెలిపారు. సోమవారం కాకినాడ డి ఎస్ ఏ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ జిల్లా స్థాయి స్పోర్ట్స్ సెలక్షన్స్ బాలుర విభాగంలో అండర్ -17 కభాడిలో అల్లూరి జిల్లారాజవోమ్మంగి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి డి సందీప్ కుమార్ రాష్ట్ర స్థాయికి ఎంపికై ప్రతిభ చాటడం జరిగిందన్నారు. ఈ మేరకుమంగళవారం నాడు పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి కే వి వి సత్య నారాయణ దొర పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి .వి . గోపాలకృష్ణ, పాఠశాల విధ్యాకమిటి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి వాసా పాల్ బాబు , పి ఈ టి నాగరాజు ,పి ఈ టి రేష్మ , బొజ్జయ్య తదితరులు ఉన్నారు.

## వరద బాధితుల సహాయార్థం ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగులు విరాళం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు వరదలు కారణంగా సర్వస్వం కోల్పోయిన వరద బాధితుల సహాయార్థం ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగులు సి.ఎం. సహయ నిధికి 66,817 రూపాయల విరాళం సమర్పించినట్లు సంఘం నాయకులు వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షాన్మోహను ఆంద్రా బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగులు ఎల్.డి.ఎం. ప్రసాద్, జె.సత్యనారాయణ, ఎన్.సత్య నారాయణ, వి.ఎస్.ఎన్.మూర్తి, ఎస్.వి.వి.తాతారావు, ఆర్.జి. మోహనరావు, బి.శ్రీనివాసరావులు కలిసి 66,817 రూపాయల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా వి.ఎస్.ఎన్.మూర్తి మీడియాతో మాట్లాడారు. అదేవిదంగా బర్రి నాగేశ్వరరావు & పాలెపు రాఘవేంద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున 10 వేల రూపాయల చెక్కును కలెక్టర్ షాన్మోహన్ ను కలిసి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. ప్రసాద్, ట్రస్టీలు వి.ఎన్.ఎన్.మూర్తి శ్రీ వినయ్ ట్రస్ట్ సభ్యులు తాతారావు, మల్లిఖార్జునరావు, ఆర్.జి.రామారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని మాచవరం శివారు కామయ్యకోడు మంచినీటి పథకం




అంబాజీపేట,మేజర్‌న్యూస్ : ఏళ్లు గడిచాయి, ప్రభుత్వాలు, నాయకులు మారుతున్నారు, సుమారు రూ 7.5 కోట్లతో నిర్మాణం చేపట్టిన మాచవరం కామయ్యకోడు రక్షిత మంచినీటి పథకంలో త్రాగునీరు అందించేందుకు ఇంకెప్పుడు చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు అధికారులను, ప్రశ్నిస్తున్నారు. ఈనెల 16వ తేదీన ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాచవరం శివారు కామయ్యకోడులో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో అధికారులు, నాయకులతో సమావేశమయ్యారు. ఇప్పటి వరకూ ఎందుకు ప్రారంభం కాలేదో ఆర్ డబ్ల్యుఎస్ డీఈ పద్మనాభంను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి చెరువు చుట్టూ రక్షణ గోడ నిర్మించకపోవడం, ఆ ప్రాంతం పరిశుభ్రంగా లేకపోవడం పై అసహనం వ్యక్తం చేసారు. అలాగే చెరువు ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఇప్పటివరకు జె.జె.ఎమ్. పనులు అసంపూర్తిగా చేయడంపై చెరువు ఆనుకొని రహదారిని అభివృద్ధి చేయకపోవడం తో సర్పంచ్, అధికారులపై ఆ ప్రాంత ప్రజలు వెంటనే పనులను పూర్తి స్థాయిలో చేపట్టాలని అన్నారు.

ఆ తరువాతే రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యే సమక్షంలో అధికారులకు వివరించారు. దీంతో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారులను ఎమ్మెల్యే సత్యనారాయణ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు ప్రభుత్వం ప్రాణాళికలు సిద్ధంచేసిందని దీనిలో భాగంగా మాచవరం కామయ్యకోడు రక్షిత మంచినీరు పథకాన్ని ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు,నాగాబత్తులసుబ్బారావు,ఉప సర్పంచ్ సుంకర పేరయ్యనాయ్యనాయుడు,మైపాల తాతాజీ, అరిగెలసూరిబాబు, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, నందెపు మట్టపర్తి శ్రీవెంకటేశ్వరరావు, కార్యదర్శి జి.జి.కె. కుమార్,ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా రెండు ఏసిలను గిప్టుగా పట్టుకుని పోయిన అధికారి ఎవరు ?

**- కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు ఇచ్చినా పట్టించుకోని జిల్లా కలెక్టర్**
**- సమాచార హక్కు చట్టంతో వెలుగు చూస్తున్న నిజాలు**






**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం ఎమ్మార్వో ఆఫీసుపైన 2024 ఎలక్షన్ నిమిత్తం మొదటి అంతస్తును కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎలక్షన్‌కు సంబంధించి ఆఫీసుగా మార్పులు చేయడం జరిగినది. ఈ మార్పులకు సంబంధించి =వట.జ/55/2024, ది.30.05.2024 రూరల్ ఎమ్మార్వో లేఖలో ఖర్చులకోసం 12,38,531 (12 లక్షల 38 వేల 531 రూపాయలు) శాంక్షన్ చేసినారు. ఇందులో ఖర్చు చేసింది 11,88,991, ఇందులో భాగంగా 1.5 టన్ ఏసీలు ఒక్కొక్కటి రూ.40,000లు, రూ.1,20,000 పెట్టి 3 ఏసీలు కొనుగోలు చేసినారు. కానీ నేడు ఆఫీసులో మీటింగ్ హాల్లో మాత్రమే ఒకటి ఉన్నది. మిగిలిన హాల్లో ఉన్న ఏసీ, అధికారి రూములో ఉన్న ఏసీలు కూడా కనిపించకుండా పోయినవని తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకటరాము పేర్కొన్నారు. వీటి గురించి సంబంధిత ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్‌ని అడగగా తనకు ఏ సంబంధం లేదు ఆర్డిఓ ని అడగమని చెప్పడం జరిగిందన్నారు. దీనిపై ఆర్డిఓ ను వివరణ కోరగా తనకు ఏమీ తెలియదు అని చెప్పటం జరిగిందన్నారు. మరి ఈ రెండు ఏసీలు ఎక్కడికి పోయినట్లు, ఈ రెండు ఏసీల దొంగ ఎవరు అని తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము ప్రశ్నించారు. దీనిపై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ది. 23/9/2024 ఎస్.నెం.276 ఫిర్యాదు ఇచ్చిన నేటికీ దీనిపై స్పందన లేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లేఖలో ఖర్చులను పరిశీలిస్తే జగనన్న కట్టిన ఋషికొండ ప్యాలెస్‌లో ఖర్చులు లాగా బాత్రూంలో రూ.81,600 ఫిట్టింగ్ ఖర్చులు, గాల్వనైజేడ్ రూఫ్ షెడ్ కి రూ.2,16,000, అల్యూమినియం పార్టిషన్ ముందర భాగానికి రూ.3,26,400, మీటింగ్ స్టేజ్ బల్లకి రూ.1,72,800, పెయింటింగ్ లకు రూ.46,080, ఫ్లోరింగ్ షీట్ కు రూ.21,600, ధర్మకోల్ సీలింగుకు రూ.37,440, ఫ్లోర్ ఎలక్ట్రికల్ త్రీఫేస్ వైరింగ్ చేసినందుకు రూ.1,67,071 ఖర్చు చేశారన్నారు. ఎలక్షన్ సొమ్మే కదా వచ్చింది మేము ఎలా ఖర్చుపెట్టిన అడిగే వాళ్ళు లేరు అన్నట్లుగా సంబంధిత రెవెన్యూ అధికారులు వాళ్ళ ఇష్టారాజ్యంగా ఖర్చులు చూపించి దొరికిన కాడకు నొక్కేసి తమ జేబులు నింపుకున్నారని తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ వ్యక్తిగతంగా రూరల్ ఎమ్మార్వో ఆఫీస్ పైనున్న ఎలక్షన్ ఆఫీసుని సందర్శిస్తే నిజాలు తెలుస్తాయి అన్నారు. ఇప్పటికైనా ఎలక్షన్ ఖర్చులను పరిశీలించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోని పక్షంలో లోకాయుక్తకు ఫిర్యాదు చేయుట జరుగునని తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము పత్రికా హెచ్చరించారు.

## 90వ సారి రక్తదానం




**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అభయ బ్లడ్ బ్యాంక్ కాకినాడలో రక్తదాన శిబిరం నిర్వహించింది. కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు స్వచ్ఛం దంగా శిబిరానికి వెళ్ళి 'ఓ-పాజిటివ్' రక్తదానం చేశారు. రక్తం దానం ఇవ్వడం ఇది ఆయనకు 90వ సారి. మెగా స్టార్ డాక్టర్ చిరంజివి స్ఫూర్తితో గత 30 సంవత్సరాల నుండి ఆయనతో పాటు ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులతో కూడా రక్తదానం చేయిస్తు న్నారు. సోమవారంతో ఆయన దిగ్విజయంగా 90వ సారి 'ఓ' పాజిటివ్ బ్లడ్ డోనేట్ చేసి రికార్డు సృష్టించారు. జనసేన సీనియర్ నేత, తన గురువు డాక్టర్ బొండా సూర్యారావు, మెగాస్టార్ చిరంజీవి అభిమానుల సహకారంతో తాను ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణాలు నిలబెట్టగలిగాను అన్న సంతృప్తి ఉందన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అధికారులు శ్రమధానం




**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అధికారులు మంగళవారం శ్రమదానం నిర్వహించారు. ఎంపీడీవో యాదగిరిశ్వరరావు, కార్యాలయ సిబ్బంది కార్యాలయ ఆవరణలో చెత్త చెదారం ఏరి శుభ్ర పరిచారు. మంగళవారం గాంధీ జయంతిని పరిష్కరించుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా పల్లెలే దేశానికి పట్టు కొమ్మలని అలాంటి పల్లెలు చెత్త చెదారం లేకుండా శుభ్రపరచు కోవాలన్నారు. దీనిలో భాగంగా ప్రతి కార్యాలయ ఆవరంలో ఉన్న చెత్తను అధికారులు శ్రమ దానంతో తీయడం జరిగిందని ఎంపిడివో యాదగిరిశ్వరరావు అన్నారు.

## అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాతల దినోత్సవం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఘనంగా స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ సురక్షితమైన రక్తం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరిచే విధానాలను మెరుగుపరిచేందుకు 1975 నుండి అక్టోబర్ 1న జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. స్వచ్ఛంద రక్తదానానికి సంబంధించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవ లక్ష్యమని అన్నారు. రక్తదాత చింతా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రమాదాలు, గుండె శస్త్ర చికిత్స, అవయవ మార్పిడి రోగులు, క్యాన్సర్, తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం అవసరమవుతుందని అన్నారు. ఆడ ,మగ ఎవరైనా ఇద్దరు ఆరోగ్యంగా ఉంటే రక్తదానం చేయవచ్చని అన్నారు. పురుషులు మూడు నెలలకు, మహిళలు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తదానం సుసంపన్నమైన సంస్కృతికి నిదర్శనమని అన్నారు. చాలా విలువైన జీవితాలను రక్తదానం ద్వారా రక్షించడంలో అపారంగా సహాయపడుతుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాతలైన జి.కృష్ణమోహన్, చింత పవన్ కళ్యాణ్, దేవు మాణిక్యాలరావు, సాన వీర మణికంఠ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి తాతీలు, చింతపల్లి సుబ్బారావు, ఎస్.శ్రీ నగేష్, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి ప్రధాని కూడలి వద్ద హైవే రోడ్డు వెడల్పు పెంచాలని గ్రామస్తుల ఆందోళన

**- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమీక్షతో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ ప్రధాన కూడలి మూడు రోడ్ల జంక్షన్ వద్ద హైవే కాంట్రాక్టర్లు రోడ్డు వెడల్పు తగ్గించి నిర్మాణం చేపడుతున్నారని దీంతో భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే సంఘటనలు ఎక్కువగా ఉంటాయని ఎన్ హెచ్5 16 విస్తరణ పనులు నిలిపి వేయాలని గ్రామస్తులు రెండు రోజుల నుండి ఆందోళన చేపట్టారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే మిరియాలశిరీషదేవి భర్తమతం విజయ భాస్కర్, టిడిపి సీనియర్ నాయకులు దంతలూరి శివరామచంద్ర రాజు, స్థానిక ఎమ్మార్వో కరక సత్యనారాయణ, స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు,డిప్యూటీ తాసిల్దార్ అల్లి సత్యనారాయణ రోడ్ కాంట్రాక్టర్ తో గ్రామస్తుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. దీంతో సమస్య పరిష్కారమై రోడ్డు వెడల్పు చేస్తూ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, మాజీ సర్పంచ్ సిహెచ్ అప్పారావు, కేబుల్ మూర్తి, చలుమూర్తి తమ్మారావు, పప్పుల అప్పారావు తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ఘనత కూటమి ప్రభుత్వానిది

**- ఎన్టీఆర్‌భరోసాపింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ఘనత కూటమి ప్రభుత్వానిదే అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 21 వ డివిజన్ నందు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొన్నారు.

ఆ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ఘనత కూటమి ప్రభుత్వానిదని, ప్రతి నెల ఒకటవ తేదీన ఉదయం ఐదు గంటలకు మొదలై 9 గంటలకు కాకినాడ నియోజకవర్గం నందు 90% పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ కూడా పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ప్రతి నెల ఒకటవ తేదీన లబ్ధిదారులకు పించను పంపిణీ చేయడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో అర్హులైన వారికి నూతన పెన్షన్లు అందించడం కూడా జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తెప్పల రామలింగేశ్వరరావు, బూడి ప్రకాష్, దుర్గాప్రసాద్, ఆయేషా, గొరుసు దుర్గారావు, పసగడుగుల శేషగిరిరావు, అన్వర్, ఇమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై దాడి - పెన్షన్ డబ్బులు చోరీ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వృద్ధురాలుపై దాడి చేసి పింఛను డబ్బులు కాజేసిన ఘటన పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు కాలనీలో చోటుచేసుకుంది. పిఠాపురం జగ్గయ్య చెరువు కాలనీలో నివసిస్తున్న గోపాలపు అనంతలక్ష్మి అనే వృద్ధురాలు నెలనెలా తనకు వచ్చే పెన్షన్ డబ్బుల కొరకు జగ్గయ్య చెరువు కాలనీలో గల 18 వ వార్డు సచివాలయం వద్దకు వెళ్ళింది. తన పెన్షన్ డబ్బులు తీసుకుని తన ఇంటికి వెళ్తుండగా... దారి కాసిన గుర్తు తెలియని ఒక వ్యక్తి సదరు గోపాలపు అనంతలక్ష్మి వద్దకు వచ్చి అమ్మా మీరు నాకు తెలుసు నేను మిమ్మును మీ ఇంటి వద్దకు నా మోటార్ సైకిల్ పై తీసుకుని వెళ్తాను నమ్మబలికాడు. ఆ వృద్ధురాలు అతనిని గుడ్డిగా నమ్మి అతని మోటార్ సైకిల్ పై ఎక్కగా... అతడు ఆమెను కొద్ది దూరం తీసుకువెళ్లి, దాడి చేసి తీవ్రంగా గాయపరిచి ఆమె వద్దనున్న పెన్షన్ డబ్బులు రూ. 4000/- రూపాయలు పట్టుకుని పరారయ్యాడు. గాయాలు పాలైన వృద్ధురాలిని స్థానికులు సాయంతో ఆమె కుమారులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. సమాచారం అందుకున్న పిఠాపురం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వి. మణికుమార్ బాధితురాలు నుండి వివరాలు సేకరించి నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## బాధితులకు విద్యార్థులు 5000 సహాయార్థం



రౌతులపూడి, మేజర్ న్యూస్ : రౌతులపూడి మండలంలో లచ్చిరెడ్డిపాలెం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు మానవత దృక్పథం చాటారు. గత వర్షాలకు నష్టపోయిన విజయవాడ వరద బాధితుల సహాయార్థం 5000/- రూపాయలు ప్రధానోపాధ్యాయులు శేష కుమార్ మరియు ఎస్ఎంసి చైర్మన్ కె.రాజు సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేస్తున్న విద్యార్థులు తెలిపారు.ఆటలు పాటలతో మానవత దృక్పథం పెంపొందించిన పిఈటి బి.రాజేష్ మాస్టర్‌కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# యువ ఓటర్లు నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్

– పోలింగ్ కేంద్రాల పేరు మార్పు,
హేతుబద్ధీకరణ కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నాం
– కలెక్టరు పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో యువ ఓటర్లు నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను గుర్తించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. మంగళవారం ఉదయం ఎపి ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అమరావతి వెలగపూడి నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారులతో ఎస్ ఎస్ ఆర్ 2025 పై సమీక్ష నిర్వహించారు. స్థానిక కలక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఇతర నియోజక వర్గ ఎలెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు యువ ఓటర్లు నమోదు విషయంలో ఈ ఆర్ వో లు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఎస్ ఎస్ ఆర్ 2025 ప్రక్రియ లో జిల్లాలో 16,21,015 ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టడం జరిగిందనీ, 16,20,284 (99.95%) నిర్ధారణ పూర్తి చేశామన్నారు. అక్టోబర్ 5 వ తేదీ నాటికి క్షేత్ర స్థాయిలో పరిశీలన




పూర్తి చేయనున్నట్లు తెలిపారు.. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటర్లు జాబిత తదితర అంశాల నేపథ్యంలో రాజకీయ పార్టీలతో అక్టోబరు 3 వ తేదిన సమావేశం నిర్వహించి, సమావేశ నిర్ణయాలకు అనుసరించి మినిట్స్ అంద చేయానున్నట్లు తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా 6283 మంది అబ్సెంటి ఓటర్లను, 1836 చిరునామా మార్పు జరిగిన, 6,187 మరణించిన ఓటర్లను గుర్తించడం జరిగిందన్నారు. ఓటరు జాబితా డెమోగ్రఫిక్ సిమిలర్ ఎంట్రీస్‌కి చెందిన 7,633 గుర్తించగా, ఫారం 8 రూపొందించడం ద్వారా 4929 సరి చెయ్యడం జరిగిందని తెలిపారు. యువ ఓటర్లు నమోదు కోసం జిల్లాలోని నన్నయ్య యూనివర్సిటీ, రెండు ఇంజనీరింగ్ కాలేజీలు, డిగ్రీ కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, ఇందు కోసం డిఆర్డిఏ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అధ్వర్యంలో నోడల్ టీం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్టోబరు 29 నాటికి డ్రాఫ్ట్ పబ్లికేషన్ కు ప్రకటన విడుదల చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు.

జిల్లాలో ఏప్రిల్ 15 నుంచి సెప్టెంబరు 30 వరకు వివిధ క్లెయిమ్స్ లకు చెందిన ఫారం 6, 6ఏ, 7, 8 లని అనుసరించి 4,67,855 ఫారం లు రావడం జరిగిందనీ, ఇప్పటి వరకు 4,65,383 క్లెయిమ్స్ పరిష్కరించామని, 2,349 ఈ ఆర్వో లాగిన్‌లో ఉన్నట్లు తెలిపారు. మిగిలిన 123 ఇతర జిల్లా పరిధిలోని ఈ ఆర్ వోలు పరిష్కారం కోసం పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. వ్యక్తిగత దరఖాస్తులకు చెత్రి 8,554 దరఖాస్తులు రావడం జరిగిందనీ, 4558 పరిశీలించినట్లు తెలియ చేశారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు (రాజమండ్రి రూరల్), మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ (రాజమండ్రి సీటీ) , డీఆర్వో జి. నరసింహులు, రాజమండ్రీ ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ (రాజానగరం) , కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత (కొవ్వూరు) , ఎస్డిసి – కె ఎల్ శివ జ్యోతి (గోపాలపురం) , ఎస్డిసి – ఆర్ వి రమణ నాయక్ (నిడదవోలు)లు, అర్బన్ తహసిల్దార్ పి. హెచ్.జి .ఆర్.పాపారావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలి




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుక సమస్యను పరిష్కరించడంలో 100 రోజులు పూర్తి అయినా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని, సిపిఎం పెద్దాపురం మండల కమిటి ఆరోపించింది. మంగళవారం యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని కోరుతూ అక్టోబర్ 4న ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆందోళనలు నిర్వహిస్తామని, మండల కమిటి కార్యదర్శి నీలపాల సూరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయాంలో ఇసుక లభించకపోవడం, రేట్లు పెరిగిపోవడం, విచ్చలవిడి అవినీతి వలన ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందని ఆయన తెలిపారు. ఇసుక సమస్యపై ఆగ్రహంతో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపారని, ఉచిత ఇసుక హామీని నెరవేరుస్తామని ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రవాణాచార్జీలు, ఇతర పేర్లు చెప్పి రేట్లు తగ్గించలేదని, కొన్ని చోట్ల మరింత పెరిగాయని, ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని, ప్రజాప్రతినిధులు, అధికార ప్రతినిధులు పలు చోట్ల ఇసుకపై పెత్తనం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి పదే పదే బహిరంగంగా హెచ్చరిస్తున్నా పరిస్థితిలో మార్పు రాలేదని, సూరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీలంశెట్టి పండు, పాశిల రమణ, తైనాల శ్రీను, ఆదిరెడ్డి కృష్ణ, కరణం అప్పారావు, తాడిశెట్టి గంగ, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు, గడిగట్ల సత్తిబాబు, డి.క్రాంతికుమార్, మాగంటి మునేశ్వరరావు, గొలగా తాతారావు, దారపురెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం ఎక్సైజ్ సిఐగా కె.వి.వి.డి.అర్జునరావు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐగా కె.వి.వి.దుర్గా అర్జునరావు నూతనంగా విధులలో చేరారు. ఈయన సాధారణ బదిలీలలో భాగంగా విజయవాడ నుంచి పెద్దాపురం ఎక్సైజ్ సిఐగా పదోన్నతిపై రావడం జరిగింది. నూతనంగా విధులలో చేరిన సిఐ అర్జునరావును పలువురు ఎక్సైజ్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

## నేడు చేపలు, మాంసం విక్రయాలు నిషేధం

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో బుధవారం గాంధీ జయంతి పురస్కరించుకుని మాంసం, చేపలు దుకాణాలు, మాంసాహార హోటల్స్, రెస్టారెంట్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ధాబాలు వద్ద మాంసం, చేపలు విక్రయాలు నిషేధించినట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. దీనికి సంబంధించి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో చేపలు, మాంసం, కభేళా, దాబాలు, రెస్టారెంట్ల యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగింది.


## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ పి.ఆర్. డిగ్రీ కాలేజ్ క్రీడా ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్టిక్ లెవెల్ సెలెక్షన్ ట్రైల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగాలలో ఏడుగురు గిరిజన విద్యార్థులు రంపచోడవరం ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలురు కళాశాల నుండి ఎంపికైయ్యారు. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ విభాగాలలో గిరిజన విద్యార్థులు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ విభాగంలో తునికి సంతోష్ (ఫస్ట్ బైపీసీ) లాంగ్ జంప్ ఫస్ట్ ప్లేస్, ట్రిబుల్ జంప్ ఫస్ట్ ప్లేస్; తెల్లం గౌతమ్ (సెకండ్ హెచ్ఈసి) 100 మీటర్లు ఫస్ట్ ప్లేస్, 200 మీటర్లు ఫస్ట్ ప్లేస్; బచ్చుల సిద్ధార్థ రెడ్డి (ఫస్ట్ బైపిసి) 1500 మీటర్ల ఫస్ట్ ప్లేస్; నైని లక్ష్మణ్ రెడ్డి (ఫస్ట్ బైపిసి) 100 మీటర్ల థర్డ్ ప్లేస్‌లలో నిలిచారు. హ్యాండ్ వాల్ విభాగంలో మేడి సాయికుమార్ ఫస్ట్ బైపిసి, కుంజ బాలరాజ్ సెకండ్ ఎంపీసీ చదువుతున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఈ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ క్రాంతి రోజ్, కెమిస్ట్రీ లెక్చరర్ కె పాండురంగారావు, సూపరింటెండెంట్ హరి, కళాశాల అధ్యాపక బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ జి.లోవరాజును అభినందించారు.

## పెరవలి మండలంలో తొలిరోజే 97.95% ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

– ఎంపీడీవో సింగంశెట్టి రమేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ ఒకటో తేదీ మంగళవారం పెరవల్లి మండల వ్యాప్తంగా సుమారు 9% పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో సింగంశెట్టి రమేష్ తెలియజేశారు. పెరవలి మండలంలో మొత్తం పెన్షన్లు 10332 గాను 10120 పెన్షన్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మొదటి రోజే 97.95% శాతం పెన్షన్ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో పెరవలి ఎస్ రమేష్ తెలియజేశారు. మిగిలిన పెన్షన్ దారులు కూడా అక్టోబర్ రెండవ తేదీ సాయంత్రం లోపు పంపిణీ చేయడానికి ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. దీనికి సహకరించిన కూటమి నాయకులకు ఉద్యోగులకు సిబ్బందికి అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## సీనియర్ సిటిజన్ల జీవిత అనుభవాలు యువతకు మార్గదర్శకం కావాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : సీనియర్ సిటిజన్ల అపార జీవిత అనుభవాలు యువతకు మార్గదర్శకం కావాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. మంగళవారం "ప్రపంచ వృద్ధుల దినోత్సవం" పురస్కరించుకుని, స్థానిక మెహర్ నగర్‌లోని 'మానవతా ఫౌండేషన్' ద్వారా నడుపుతున్న వృద్ధాశ్రమంలో, కాకినాడ జిల్లా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "వృద్ధుల సన్మానం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధులను సత్కరించారు. ఈ సందర్భంగా, ఆయన వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ముప్పై మంది వృద్ధులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారికి అందుతున్న ఆహారం, విశ్రాంతి సదుపాయాలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వినికిడి యంత్రాలు, నడవలేని వారికి ట్రై సైకిళ్లు మంజూరుకు చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. వృద్ధుల సంక్షేమంలో యువత, ముఖ్యంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థుల భాగస్వామ్యం అవసరమన్నారు. పూర్వపు తరాల అనుభవాల బాటలో నడిచి, సేవా దృక్పధంతో జీవితాలను తేజోవంతంగా మార్చుకోవాలని యువతను కోరారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను అభినందించి, వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. కాకినాడ, పెద్దాపురం రెవిన్యూ డివిజన్‌లలో వృద్ధుల రక్షణ చట్టం పరిధిలో కౌన్సిలర్లను నియమించాలని, జిల్లా స్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు అవసరాన్ని కోరగా, తప్పనిసరిగా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే అందరికీ కుటుంబ సరఫరా కార్డులు ఉన్నాయా లేదా, అందరికి నిత్యావసర సరకులు అందు తున్నాయా, అందరికీ పెన్షన్లు అందుతున్నాయా అని ఎంక్వయిరీ చేశారు. ఎవరికైనా అవసరం ఉంటే తనకు ఈ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా తెలియ పరిస్తే, మంజూరు చేయిస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షులు భళ్లమూడి సూర్య నారాయణమూర్తి, వృద్ధుల రక్షణ చట్టం, వినియోగదార్ల హక్కులు గురించి సోదాహరణంగా వివరించారు. జిల్లా కార్యదర్శి సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కా వి.ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొరుప్రోలు గౌరినాయుడు, ఇతర సభ్యులు, అడ్వకేట్ పి.శ్రీనివాసరావు, వృద్ధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా, జిల్లాపరిషత్ రిటైర్డ్ ఉద్యోగి పి.వి. రమణ మూర్తి దంపతులను, వృద్ధులలో పెద్దలు వనమాడి మహాలక్ష్మి, కె.సూర్య నారాయణ లను జాయింట్ కలెక్టర్ మీనా సన్మానించారు.

## ఓటర్ల జాబితా రూపకల్పనపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈవో వీడియో కాన్ఫరెన్స్



కాకినాడ, మేజర్ న్యూస్ : ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా –2025 రూపకల్పన కార్యాకలాపాలపై మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈవో వివేక్ యాదవ్ అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఎన్నికల అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా –2025 రూపకల్పన కార్యాకలాపాలకు సంబ ంధించి అభ్యంతరాలు స్వీకరణ, పరిశీలన ప్రక్రియ సక్రమ ంగా చేపట్టడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 30 నాటికి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,637 పోలింగ్ కేంద్రాల పరిధిలో 16,34,513 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా–2025 రూపకల్పనలో భాగంగా ఏఈఆర్వోల ఆధ్వర్యంలో ఇప్పటివరకు 98 శాతం ఇంటింటా ఓటర్ల తనిఖీ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్.. రాష్ట్ర ఎన్నికల సీఈవోకి వివరించారు. మార్పులు, చేర్పులు, మరణాలకు సంబంధించి 10,608 దరఖాస్తు అందాయని, ఈ దరఖాస్తులను గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈవో వీ.వీ.వీ.ఎస్. లక్ష్మణరావు, కలెక్టరేట్ ఎన్నికల డీప్యూటి తహసీల్దార్ ఎం.జగన్నాథం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద నష్టపరిహారం అందించాలని వినతి పత్రాల అందజేత




కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం మండలంలో ఇటీవల వచ్చిన వరదలకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించిన విషయం విధితమే. కాని తమ పంచాయితీలకు నష్ట పరిహారం అందలేదని గ్రామస్తులు వాపోతున్న పరిస్థితి. ఈ మేరకు మండలంలోని చూచిరేవుల గూడెం పంచాయితీలో ఎంపిటీసీ జయసుధ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి కి మెమోరాండం అందజేశారు.ప్రభుత్వం ప్రకటించిన 10 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు గోదావరి వరదలకు పనులు లేక ఇబ్బంది పడ్డామని, పంటలు కూడా దెబ్బతిని రైతులు నష్ట పోయారని అందరికి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.అదేవిధంగా వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య ఆధ్వర్యంలో కూటూరు సచివాలయంలో ధర్నా నిర్వహించి మెమోరాండం అందజేశారు. ముంపు మండలాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ బాధితులే అని అన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి పాయం సీతారామయ్య,సర్పంచ్ బొగ్గ వెంకమ్మ,ఆవుల మురళి, ఉపేంద్ర,మడెం బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీమంతుల వెంకటరమణ రమణ, వేంకటాద్రి సత్యనారాయణ, గౌతురావు తదితరులు పాల్గొన్నారు. కూనవరం సచివాలయం వద్ద వరద బాధితులు ధర్నా ఇటీవల సంభవించిన వరదల్లో నష్టపోయిన వరద బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని కూనవరం సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు కూనవరం రెవెన్యూ అధికారులు స్పందించి అందరికీ నష్టపరిహారం ఇచ్చే చర్యలు తీసుకుంటామని ఎవరు ఆందోళన పడవలసిన పనిలేదని తెలిపారు.

## కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం - దానే రాజు



**ఎటపాక,మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కిష్టవరం గ్రామపంచాయతీ టిడిపి నాయకులు దానే రాజు అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కిష్టవరం గ్రామంలో డయాలసిస్ రోగికి స్థానిక నాయకులు దానే రాజు చేతుల మీదుగా మంగళవారం 10,000 రూపాయలను అందించడం జరిగింది. సందర్భంగా దానే రాజు మాట్లాడుతూ కిష్టవరం గ్రామానికి చెందిన ఈసం వెంకన్న అనే వ్యక్తి కి గత రెండు సంవత్సరాలుగా కిడ్నీలు చెడిపోయి ప్రతి నెల 12 సార్లు వైద్యశాలకు వెళ్లి డయాలసిస్ వేపించుకోవాడానిక ఇబ్బంది పడుతున్న కుటుంబానికి 10,000 రూపాయలు పెన్షన్ ఇప్పించడం జరిగిందని, కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, నిరుపేదలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వీఆర్వో వీరమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ జయమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది, చిచ్చడి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలను పరిష్కరించాలంటూ సిపిఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన



జగ్గంపేట, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలోని సచివాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ గోవిందపురం గ్రామంలో ఉన్న గిరిజనులు అందరికీ కుల ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా నివస స్థలం ఉండి గృహం నిర్మించుకునే గిరిజనులకు 10 లక్షల రూపాయలను హౌసింగ్ లోన్ ప్రకటించాలన్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలం లేని వారందరికీ ఇళ్లస్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య నిర్మూలనకు చర్యలు చేపట్టి, గ్రామంలో పూర్తిస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలన్నారు. పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు హక్కులు కల్పించాలన్నారు. జిల్లాలో ఈనం భూములు సాగు చేసుకుంటున్న వారికి హక్కు కల్పించాలన్నారు. ముఖ్యంగా గోవిందపురం గ్రామంలో ఉన్న గిరిజనులను ఏజెన్సీలో కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జగ్గంపూడి రాజు, నాగులపల్లి అచ్చారావు, నాగులపల్లి రమణ, వినపర్తి నాగ శేషు, కోరుకొండ వెంకన్న , సోంబత్తుల నూక రత్నం, పందిరి ప్రసాద్, కొండపర్తి అర్జునుడు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం ఆర్టీఓగా ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎం.వి.ఐ) కె.ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంవిఐగా బాధ్యతలు నిర్వహించిన విఠల్ ఏలూరు జిల్లాకు బదిలి అయ్యారు. అక్కడ ఎంవిఐగా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ బదిలిపై పెద్దాపురం రావడం జరిగింది. ఈయన రాజమహేంద్రవరం, నూజివీడు, ఏలూరులలో ఎంవిఐగా విధులు నిర్వహించారు.

## శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థాన ఇఓగా ఆర్.సౌజన్య



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థాన కార్యనిర్వాహణాధికారిగా సాధారణ బదిలీలలో భాగంగా ఆర్.సౌజన్య బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇప్పటివరకు పిఠాపురం శ్రీపాద వల్లభ దేవస్థాన కార్యనిర్వాహణా ధికారిగా విధులు నిర్వహిస్తూ ఇక్కడకు రావడం జరిగింది. నూతనంగా విధులలో చేరిన సౌజన్యను దేవస్థాన సిబ్బంది కామరాజు, మోహన్, రమణ, తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు. ఇప్పటివరకు ఇక్కడ ఇఓగా పనిచేసిన టి.వి.సూర్యనారాయణ కరప వెళ్ళడం జరిగింది.

## నవోదయ 9 మరియు 11 తరగతుల ప్రవేశానికి ధరఖాస్తుల స్వీకరణ

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 9, 11 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు కోరుతున్నట్లు విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం 9వ తరగతిలో ప్రవేశానికి, ప్రవేశ పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుచూ, 01-5-2010 నుండి 31-7-2012 తేదిల మధ్యలో జన్మించి ఉండాలని, 11వ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుచూ 01-06-2008 నుండి 31-07-2010 మధ్య జన్మించి ఉండాలని ఆయన తెలిపారు. ధరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి ఉండాలని, ధరఖాస్తులకు చివరితేది 30-10-2024. 9 మరియు 11 తరగతుల ప్రవేశ పరీక్ష ది.8-2-2025వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సర్పంచ్

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వాడపాలెం గ్రామంలో ఉన్న జెడ్పిహైస్కూల్ లో విద్యార్థులకు అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆ గ్రామ సర్పంచ్ త్సామ ఆదినారాయణ మూర్తి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం నిర్వాహకులు అందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేస్తారు.విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన నాణ్యత,నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు.ఆహారాన్ని వృధా చేయకూడదని విద్యార్థులకు సూచించారు. అనంతరం భోజనాన్ని,స్టాక్ రూమ్‌ను పరిశీలించారు.విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడొద్దని నిర్వాహకులకు సూచించారు. పట్టిక ప్రకారం రోజు వారీ మెనూను సంబంధింత ఉపాధ్యాయులు తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.చంద్ర శేఖరం,ఉపాధ్యాయులుసి.హెచ్ లక్ష్మీ నారాయణ, ఏ.హేమ సుందరి, ఎన్.సత్యనారాయణ, బి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.